01ATP21_01ATP21.qxd 21-11-2025 PM 10:58 Page 1










# అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక


# వార్త

శనివారం 22 నవంబర్ 2025 | పేజీలు : 04








# బాబాసందేశాన్ని నాతో తీసుకెళ్తున్నా

-మహారాష్ట్ర సిఎం దేవేంద్ర ఫడ్నవిస్ -నిస్వార్ధసేవకు ప్రతి రూపం సత్యసాయి - ఒడిశ గవర్నర్ డా.కంభంపాటి హరిబాబు - ముగిసిన శ్రీసత్యసాయి ప్రపంచ సదస్సు - హాజరైన 45 దేశాల ప్రతినిధులు

**శ్రీసత్యసాయి జిల్లా, నవంబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:** భగవాన్ సత్యసాయి బాబా ప్రపంచానికి అందించిన శాశ్వత సందేశం "అందరినీ ప్రేమించు, అందరినీ సేవించు (లవ్ ఆల్- సర్వ్ఆల్)" ను తనతో తీసుకెళుతున్నానని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ వ్యాఖ్యానించారు. "వ్యక్తిని లయపరచడం - ప్రపంచ శాంతి కోసం మార్గాలు" అనే అంశంపై సత్య సాయి బాబా శతజయంతి మహోత్సవాల సందర్భంగా ప్రశాంతినిలయంలో 11వ శ్రీసత్యసాయి ప్రపంచ సదస్సు రెండవ రోజైన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆధ్యాత్మిక స్పూర్తితో వైదిక మంత్రాలతో ఈ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.



శ్రీసత్యసాయి ప్రపంచ సదస్సులో మాట్లాడుతున్న మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్

శ్రీ సత్య సాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ రెండు రోజుల ప్రపంచ సదస్సులో 45 దేశాల నుండి 2500 మందికి పైగా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ మాట్లాడుతూ, తన కుటుంబం అనేక దశాబ్దాలుగా స్వామివారి భక్తులు అని, పుట్టపర్తిలో ప్రతి చోటా స్వామి ప్రేమ, దివ్యసాన్నిధ్యం వెలిసిపోతుందన్నారు. ఒడిశా గవర్నర్ డా. కంభంపాటి హరిబాబు మాట్లాడుతూ, భగవాన్‌ను మానవతా దీప్తి, నిస్వార్థ సేవకు ప్రతిరూపం అని వర్ణించారు. బాబా త్రివిధ సేవా యజ్ఞాలు, శుద్ధజల ప్రాజెక్టులు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, విలువల ఆధారిత విద్యా వ్యవస్థ, ఇవన్నీ ప్రపంచానికి ఆదర్శ నమూనాన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శతజయంతి ఉత్సవాలను రాష్ట్ర వేడుకలుగా ప్రకటించడాన్ని ఆయన అభినందించారు. స్వామి బోధించిన ఏకత్వం, ప్రేమ, సేవనే మనం ఆచరించడం ఆయనకు అత్యుత్తమ నైవేద్యమన్నారు. మిస్ సరీతా అయ్యర్ మాట్లాడుతూ, దైవ మహిమను, దైవ కరుణను నిజంగా గుర్తించిన క్షణమే భక్తి పుడుతుందని ఆమె పేర్కొన్నారు. గజేంద్ర మోక్షం ప్రసంగంలోని అంతర్లీనార్థాన్ని వివరిస్తూ పూర్ణ సమర్పణ, నిర్మలమైన శరణాగతి ఉన్నచోట భగవంతుడు ఎలా వెంటనే ప్రత్యక్షమై రక్షిస్తాడో అద్భుతంగా వివరించారు. శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ ట్రస్టీ డాక్టర్ వీ. మోహన్ సందేశాలలో పుట్టపర్తి మాత్రమే భగవాన్ వారి యొక్క జన్మభూమి అని, వారు ఇక్కడి నుంచే అనేక కార్యక్రమాలు చేపట్టడం వల్ల పుట్టపర్తి కర్మభూమి గా కుడా ఎప్పటికీ విలసిల్లుతుందని చెప్పారు. భగవాన్ వారు సూచించిన సేవా మార్గం లో ప్రతిఒక్కరూ ఈ సందర్భంగా పునరంకితం మిగతా 4 లో....




























# గుడిపల్లిలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పై కోటిసంతకాల కార్యక్రమం



కార్యక్రమంలో మాట్లాడుతున్న తలారి రంగయ్య

బ్రహ్మసముద్రం నవంబర్ 21 ప్రభాతవార్త

మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణ పై పెద్ద ఎత్తున కోటి సంతకాల కార్యక్రమం చేపడుతున్న నేపథ్యంలో బ్రహ్మసముద్రం మండలంలోని గుడిపల్లి గ్రామంలో మండల కన్వీనర్ పాల బండ్ల చంద్రశేఖర్ ఎంపీపీ కంభం చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కోటి సంతకాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య కార్యక్రమంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 15 నెలలకే ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేయడం వల్ల ప్రజలకు వైద్యం మరింత భారంగా మారనుందని అన్నారు. పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్న ఉద్దేశంతో జగన్ ప్రభుత్వం లో 17 మెడికల్ కాలేజీలు రాష్ట్రానికి మంజూరు చేసి అందులో ఐదు పూర్తి చేసి మిగతావి నిర్మాణ దశలో ఉన్నాయని అన్నారు. మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడం సబబు కాదని దీనిపై వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాల సేకరణతో గవర్నర్కు పంపిమెడికల్ కాలేజీలు ఆపడంలో ప్రజలు పాల్గొని మద్దతు తెలుపాలని అన్నారు. గుడిపల్లి గ్రామానికి చెందిన పలువురు తలారి రంగయ్య ఆధ్వర్యంలో పార్టీ కండువా వేసుకొని పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఉన్న కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం

బెలుగుప్ప, నవంబర్ 21 ప్రభాతవార్త



క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రం బెలుగుప్పలో సెక్రెటరీ మంజునాథ సారథ్యంలో ముఖ్య అతిథులుగా ఎంపీడీవో లక్ష్మినారాయణ, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున పాల్గొన్నారు. మండల కేంద్రంలోని అన్ని గ్రామాల్లో శుభ్రత పాటించాలని పరిశుద్ధమైన పచ్చదనంతో కూడిన గ్రామాలను తెలియజేసేలా పనిచేయాలని గ్రీన్ అంబాసిడర్స్ కు అవగాహన కల్పించారు. అలాగే దగ్గరుండి క్లీన్ అండ్ గ్రీన్ పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు దుకాణదారులు, మహిళలు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే మంచి ఆరోగ్యం ఎంపీడీవో ధనుంజయనాథ్

కళ్యాణదుర్గం రూరల్ నవంబర్ 21 ప్రభాతవార్త



పచ్చదనం పరిశుభ్రత నిర్వహిస్తున్న ఎంపీడీవో మరియు సిబ్బంది

మనం నివసిస్తున్న పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకొని మంచి ఆహ్లాదకరమైన వాతావరణం ఉన్నప్పుడే మంచి ఆరోగ్యం ఉంటుందని ఎంపీడీవో ధనుంజయనాథ్ పేర్కొన్నారు ఆయన కళ్యాణదుర్గం రూరల్ మండల పరిధిలోని బోరంపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు గ్రామపంచాయతీ గ్రీన్ అంబాసిడర్లతో గ్రామ వీధులను పరిశుభ్రత పాటించే విధంగా శుభ్రం చేయించారు వారితో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్దేశం ప్రకారం ప్రతి మూడవ శనివారం నిర్వహిస్తున్న క్లీన్ అండ్ గ్రీన్ లేదా పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం గ్రామాలలో నిర్వహించి పరిసర ప్రాంతాలను శుభ్రం చేసుకుని గ్రామాలను ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండేటువంటి పరిస్థితులను కల్పించాలన్నారు ఇందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ప్రజలు కూడా తమ వంతు బాధ్యతగా గ్రామంలో ఇళ్ళ ముందు చెత్త దిబ్బలు వేసుకోవడం మురికి నీరు నిల్వ ఉంచుకోవడం లాంటి పనులు చేయకుండా ఉండాలన్నారు రూరల్ మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో పచ్చదనం పరిశుభ్రతను గ్రామ కార్యదర్శులు సిబ్బంది తదితరులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎల్డిఓ నాగేశ్వరరావు డిప్యూటీ ఎంపీడీవో శంకర్ ఈఓఆర్డి రంగనాయకులు పాల్గొన్నారు.

## మండలం పరిధిలోని గ్రామాలలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం

బ్రహ్మ సముద్రం నవంబర్ 21 ప్రభాతవార్త



క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం దృశ్యం

క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు బ్రహ్మసముద్రం మండలంలోని బైరసముద్రం గ్రామంలో విపుల స్థాయి శుభ్రత( మాసివ్ క్లీన్ లెస్ గ్రీన్) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. గ్రామాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో నిండి ఉండేలా చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పారిశుద్ధ్య కార్మికులందరూ పాల్గొని, గ్రామంలోని ప్రధాన వీధులు, సబ్ వీధులు, కాలనీలు, కాల్వలు మొదలైన ప్రాంతాలను శుభ్రపరచడం జరిగింది. గ్రామంలో ఉన్న చెత్త దిబ్బలను పూర్తిగా తొలగించి, చెత్త సేకరణలో వ్యవస్థాబద్ధమైన పద్ధతులను అనుసరించేలా చర్యలు తీసుకున్నారు. గ్రామ ప్రజలకు తడి చెత్త పొడి చెత్త వేరుచేసే విధానం, చెత్తను సమయానికి ఇవ్వడం, పరిశుభ్రత పాటించడం వంటి అంశాలపై ఎంపీడీవో ఉమాదేవి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శుభ్రత పై గ్రామస్థులలో బాధ్యతా భావం పెంపొందించేందుకు పోస్టర్లు, మైక్ ప్రకటనలు, ప్రత్యక్ష అవగాహనతో కూడిన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. అదనంగా, గ్రామంలో ఉన్న నీటి ట్యాంకులను పూర్తిగా శుభ్రపరచడం, ప్రభుత్వ కార్యాలయాల పరిసరాల్లో ప్రత్యేక శుభ్రత చర్యలు చేపట్టడం జరిగింది. ఈ మాసివ్ క్లీన్ లెస్ కార్యక్రమం కార్యక్రమం ద్వారా గ్రామం మొత్తం పరిశుభ్రమై, ప్రజల్లో పర్యావరణ పరిరక్షణ పట్ల మంచి అవగాహన ఏర్పడినట్లు అధికారులు తెలిపారు. భవిష్యత్‌లో కూడా ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ గ్రామాన్ని శుభ్రంగా, పచ్చగా ఉంచేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం నందు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఉమాదేవి గారు, ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి చంద్రశేఖర్ , మండల లోని పంచాయతీ అభివృద్ధి అధికారులు, గ్రామ సర్పంచ్ , స్థానిక ప్రజలు, మండలం నందలి అన్ని పంచాయతీల పారిశుద్ధ కార్మికులు పాల్గొనడమైనది.

# రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు కల్పించలేని కూటమి ప్రభుత్వం

- ప్రకటించిన మద్దతు ధరతో తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి - కూటమి ప్రభుత్వం స్పందించకుంటే రైతులతో కలిసి ఉద్యమిస్తాం - మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య







బోరంపల్లి గ్రామం వద్ద రోడ్డుపై ఆరబెట్టుకున్న మొక్కజొన్న పంటను రైతులతో కలిసి పరిశీలిస్తున్న దృశ్యం అరటి తోటలను పరిశీలిస్తున్న దృశ్యం , రైతు సమస్యలపై విలేకరులతో మాట్లాడుతున్న తలారి రంగయ్య

**కళ్యాణదుర్గం నవంబర్ 21 ప్రభాతవార్త:** రైతులువ్యవసాయాన్నినమ్ముకుని లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించక రైతులు కంట కన్నీరు ఒలుకుతోందని, కూటమి ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించినా అమలు చేయలేక చతికిల పడుతోందని రైతులను నిర్లక్ష్యం చేస్తోందని మాజీ ఎంపీ, వైసీపీ కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య మండిపడ్డారు. శుక్రవారం కళ్యాణదుర్గం మండల పరిధిలోని బోరంపల్లి గ్రామం వద్ద అనంతపురం ప్రధాన రహదారి పైనే మొక్కజొన్న, కంది, మద్దతు ధర కోసం ఎదురుచూస్తున్న రైతులను ఆయన పలకరించారు. ఈ సందర్భంగా కంది రైతులు జయరామిరెడ్డి, కొండారెడ్డి, మంజునాథరెడ్డి, మొక్కజొన్న పండించిన రైతులు ఉదయ్,రాజన్న,మారుతేజ్,మల్లికార్జున మాట్లాడుతూ పంటలను రక్షించుకునేందుకు నాలుగైదు సార్లు మందులు పిచికారిచేసి అవస్థలు పడ్డామని, పంట చేతికి వచ్చాక గిట్టుబాటు ధర గాని, మద్దతు ధర గాని లేకపోవడంతో రోడ్డుపై పోసి ధర కోసం ఎదురు చూస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మధు, బలరాం పండించిన అరటి తోటలనుకూడా పరిశీలించారు. సాధారణంగా అరటి 1520రూపాయలు కిలో ధర పలకాల్సి ఉండగా రెండు, మూడు రూపాయలు కూడా పలకడం లేదని, లక్షల పోసి పండించిన అరటి చెట్టు మీదనే పండుగా మారి రాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు కష్టాన్ని కళ్ళారా చూసిన తలారి రంగయ్య మీడియాతో మాట్లాడుతూ మీడియాతో మాట్లాడుతూ రైతులు పండించిన పంటలను కొనే నాథుడే లేదంటూ రైతుల ఆందోళన చెందుతున్నారని, తక్షణమే మద్దతు ధర ప్రకటించిన కూటమి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, రైతులు నుంచి మొక్కజొన్న, కందులు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అమెరికా నుండి పెద్ద పెద్ద పరిశ్రమలను తీసుకువచ్చి విశాఖలో నెలకొల్పుతున్నామని గొప్పలు చెబుతున్న ప్రభుత్వానికి అందరికీ అన్నం పెట్టే అన్నదాతల ఆక్రందనలు వినపడడం లేదని దుయ్యబట్టారు. అనంతపురం జిల్లాను పండ్ల తోటల హబ్బుగా చేస్తామని ఊకదంపుడు ఉపన్యాసాలు చెబుతున్న కూటమి ప్రభుత్వం వేలాది ఎకరాలలో లక్షలు పోసి పండించిన అరటి పంటకు కిలో రెండు రూపాయలు కూడా పలకడం లేదని తెలిపారు. గతంలో తాను ఎంపీగా ఉన్న సందర్భంలో కిసాన్ రైలును ప్రారంభించి అనంతపురం జిల్లా పండ్లను దేశ రాజధానిలో విక్రయించే ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. అయితే కూటమి ప్రభుత్వం భాగస్వామ్య పార్టీలు రైతు సమస్యలను పట్టించుకోవడం లేదని కనీసం ప్రకటించిన మద్దతు ధర కూడా రైతులకు అందించేందుకు పనిచేయడం లేదన్నారు. రైతులు పండించిన మొక్కజొన్న కంది అరటి పంటలకు ప్రభుత్వం మద్దతు ధర కల్పించలేక పోతే రైతులతో కలిసి ఉద్యమ పాట పడతమని, ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడగట్ట నారాయణ, ఎంపీపీ మారుతమ్మ ఆంజనేయులు, జడ్పీటీసీ బొమ్మయ్య, సర్పంచ్ శోభారాణి, భీమేష్, స్థానిక రైతులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



కళ్యాణదుర్గం టీ సర్కిల్‌లో కోటి సంతకాల సేకరణ నిర్వహిస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం, నవంబర్ 21 ప్రభాతవార్త:** ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కళ్యాణదుర్గం పట్టణంలోని టీ సర్కిల్లో టౌన్ కన్వీనర్ ఐ సుధీర్ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. సమన్వయకర్త తలారి రంగయ్య ఆదేశాల మేరకు నిర్వహించిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం లో విద్యార్థులు ప్రజలు పాల్గొని సంతకాలు చేశారు. ఈ సందర్భంగా పట్టణ కన్వీనర్ ఈడిగ సుధీర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పిపిపి విధానంతో మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరించడం వల్ల ప్రతిభావంతులైన పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరం అవుతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం కార్పోరేట్ శక్తుల చేతిలో కీలుబొమ్మగా మారుతోందని అన్నారు. అందుకే పీపీపీ విధానాన్ని ప్రభుత్వం వెనక్కు తీసుకునే వరకు పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు మాజీ కన్వీనర్ కౌన్సిలర్ తిరుమలవెంకటేశులు, కౌన్సిలర్లు లక్ష్మణ్,శ్రీనివాసులు, పరమేశ్వరప్ప,బోరంపల్లి రామిరెడ్డి, బిక్కి హరి, షేక్షావలి, టైలర్ శీను గూబనపల్లి నాగరాజు, పాండు, శ్రీకాంత్ బేరిల రాజు నీరుగంటి సురేష్ ఎరుకుల రమేష్ ఎరుకుల రాము వెలుగు నాగరాజు, నేసే గంగాధర పాల్గొన్నారు.

## ప్రజా అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



దరఖాస్తులను ఎమ్మెల్యే స్వీకరిస్తున్న దృశ్యం

గుత్తి, నవంబర్ 21 ప్రభాతవార్త

ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల దరిచేర్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం స్పష్టం చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ప్రజా దర్బార్ మరియు సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాభివృద్ధిలో తాము కృతనిశ్చయంతో ముందుకు వెళుతున్నామని ఆయన స్పష్టం చేశారు. అనంతరం పలువురు తమ వ్యక్తిగత సమస్యలతో పాటు, మౌలిక వసతుల కల్పనకై ఎమ్మెల్యేకు తమ దరఖాస్తులను అందజేశారు. పలు కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీ, వీధిదీపాలు తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రజల వద్దకే వచ్చి ఎమ్మెల్యే సమస్యలను అడిగి తెలుసుకోవడం పట్ల ప్రజానీకం హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాసులు, మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా, తహశీల్దార్ పుణ్యవతి, ఎంపిడిఓ ప్రభాకర్‌నాయక్, ట్రాన్స్‌కో డిఈ పద్మనాభపిళ్ళై, అర్బన్ సిఐ రామారావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కలచెరువు ప్రతాప్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు చికెన్ శీనా, రమేష్, మండల కన్వీనర్ లక్ష్మిరంగయ్య, మాజీ పట్టణ కన్వీనర్ కోనంకి కృష్ణ, న్యాయవాది సోమశేఖర్, పలువురు నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్యసాయి శతజయంతి వేడుకలు



మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం

గుత్తి, నవంబర్ 21 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలో శుక్రవారం సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో భగవాన్ సత్యసాయిబాబా శతజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యసాయి భజన మండలి శ్రీషిరిడిసాయి బాబా దేవస్థానంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అందరినీ ప్రేమించు, అందరినీ సేవించు అన్న బాబాసందేశాన్ని ప్రతిఒక్కరూ పాటించాలని పిలుపునిచ్చారు. అనంతరం 130 మంది పేద మహిళలకు చీరలు, దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం నారాయణసేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమితి కన్వీనర్ ఎన్‌వి రమణ, వీరనారాయణ, విశ్వనాథ్, రాజేంద్ర, సత్యనారాయణరెడ్డి, అరుణమ్మ, వసుంధరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఉరవకొండలో ప్రధాన రహదారికి ఇరుపక్కలా ఆక్రమణల తొలగింపు..!

- ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలుగకుండా తీసుకున్న చర్యలపట్ల ప్రజల్లో హర్షాతిరేకాలు
- క్లాక్ టవర్ కూడలిలో కూరగాయలు, పండ్ల వ్యాపారులు ప్రైవేటు బస్టాండులోకి..
- ఆక్రమణల తొలగింపులో పాల్గొన్న ఎంపీడీవో, డి.ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శులు





ఉరవకొండ పట్టణంలో ప్రధాన రహదారికి పక్కన వేసుకున్న షెడ్లను తొలగించిన దృశ్యం, దుకాణాల ముందు ఆక్రమణలు తొలగిస్తున్న పంచాయతీ సిబ్బంది

ఉరవకొండ, నవంబర్ 21 ప్రభాతవార్త



క్లాక్‌టవర్ పక్కన కూరగాయాల వ్యాపారులతో మాట్లాడుతున్న ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్, పంచాయతీ కార్యదర్శి ఏ.గౌస్‌సాహెబ్

ఉరవకొండ పట్టణంలో ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న అక్రమణలను శుక్రవారం తొలగించారు. తెల్లవారుజాము నుండే ఎంపీడీవో బి.వి.రవి ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో పి.సతీష్‌బాబు, మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఏ.గౌస్‌సాహెబ్‌తోపాటు వివిధ పంచాయతీల కార్యదర్శులు దాదాపు 100 మంది పంచాయతీ కార్మికులతో స్థానిక ప్రభుత్వాసుపత్రి మొదలు క్లాక్‌టవర్ కూడలి వరకు ఇటువైపు ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడకు ఆనుకొని వేసుకున్న షెడ్లు, అటువైపు దుకాణాల ముందు వేసుకున్న సన్‌షెడ్లు, రాకపోకల బారికేడ్లను తొలగించారు. ప్రధాన మురుగునీటి కాలువ దాటి ముందుకు రాకూడదని దుకాణాల యజమానుల వద్దకు వెళ్లి నిర్మాణాలు తొలగించుకోవాలని హెచ్చరించారు. క్లాక్‌టవర్ కూడలిలో కూరగాయలు, పండ్ల వ్యాపారాలవల్ల ట్రాఫిక్‌కు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని వెంటనే పాకలు తొలగింపుకోవాలని వ్యాపారులను ఆదేశించారు. ప్రస్తుతానికి ప్రైవేటు బస్టాండులో వ్యాపారాలు చేసుకోవడానికి స్థలాలను చూపుతామని త్వరలోనే ప్రత్యేక కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేసి అక్కడికి పంపుతాయన్నారు. కాగా క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడటానికిగాను చేపట్టిన ఆక్రమణల తొలగింపులపట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆక్రమణల తొలగింపులో అధికారులు పెద్దలకో న్యాయం, పేదలకో న్యాయం అన్నచందంగా వ్యవహరించకుండా ఆక్రమణలకు ఎవరు పాల్పడినా వాటిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. క్లాక్‌టవర్ మొదలు ఇటువైపు చాబాల రోడ్డు, పాత బళ్లారి రోడ్డు, పాత స్టేట్ బ్యాంకు రోడ్డు, గుంతకల్లు రోడ్డులో ఇష్టారాజ్యంగా జరిగిన ఆక్రమణల కారణంగా రోడ్లు కుచించుకొనిపోయి రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వాటిని కూడా తొలగించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# మత్స్యకారులకు ప్రభుత్వ సహకారం అందిస్తాం విప్ కాలవ

గుమ్మఘట్ట నవంబర్ 21ప్రభాత వార్త



ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా వలలు అందజేస్తున్న విప్ కాలవ

మత్స్యకారులకు అందాల్సిన రాయితీలు, ఇతర సౌకర్యాలను అందించడానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు భరోసా ఇచ్చారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆయన గుమ్మగట్టలో మత్స్యకారులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మత్సకారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... చేపల వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకారులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. మత్స్యకారుల సంక్షేమం, శ్రేయస్సు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం విశేష కృషి చేస్తుందన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలో మత్సకారులను ప్రోత్సహిస్తూ వస్తున్నామన్నారు. భైరవాణి తిప్ప ప్రాజెక్టులో ఇదివరలో మూడు లక్షల చేప పిల్లల పెంపకాన్ని చేపట్టగా నేడు తొమ్మిది లక్షలకు పెంచామన్నారు. అలాగే కనేకల్లు చెరువులో కూడా పెద్ద సంఖ్యలో చేప పిల్లల పెంపకం జరుగుతొందన్నారు. దానికి అందాల్సిన సహాయ సహకారాలు ప్రభుత్వం ద్వారా అందించడానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కాలువ సన్నన్న, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బి టి పి చిన్నకృష్ణ, మత్స్యకారుల సంఘం చైర్మన్ శ్రీరాములు, సెక్రటరీ సత్తి, సీనప్ప, రామాంజనేయులు, వెంకటేశులు, ఉమా, రాజన్న, సురేష్ సురేష్, వన్నూరు స్వామి, అశోక్, మూర్తి, సర్మాస్ వలి,హనుమంతప్ప, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎండిఎం ఏడి

లేపాక్షి, నవంబర్ 21 ప్రభాతవార్త



మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలిస్తున్న ఎండిఎం ఏడి

లేపాక్షి మండల కేంద్రంలోని ఓరియంటల్ ఉన్నత పాఠశాల, ఉర్దూ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల్లో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని జిల్లా ఎండిఎం ఏడి-2 వినయ్‌కుమార్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఎంఈఓ నాగరాజు, ఎంఈఓ-2 కుళ్లాయప్పలతో కలిసి ఆయన పాఠశాలల్లోని మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. విద్యార్థులతో మధ్యాహ్నం భోజనం నాణ్యతపై అడిగి తెలుసుకున్నారు. ఎండిఎం నిర్వాహకులను పిలిపించి మెనూ ప్రకారం భోజనాన్ని నాణ్యతగా అందజేయాలన్నారు. విద్యార్థుల నుండి ఫిర్యాదులు వస్తే ఎండిఎం నిర్వాహకులపై చర్యలు తప్పవని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజనాన్ని హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులు పరిశీలించాలని ఆయన సూచించారు.

## మాతృమూర్తులకు అన్నదానం పూర్వజన్మ సుకృతం

-లేపాక్షి ఆలయ చైర్మన్ రామానందన్

లేపాక్షి, నవంబర్ 21 ప్రభాతవార్త



గర్భవతులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన లేపాక్షిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మాతృమూర్తులకు అన్నదానం నిర్వహించడం తన పూర్వజన్మ సుకృతమని రమామణి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు, లేపాక్షి ఆలయ చైర్మన్ కరణం రామానందన్ పేర్కొన్నారు. శుక్రవారం లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వెంకటచిరంజీవి 45 మంది గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం కరణం రామానందన్ ఆధ్వర్యంలో గర్భవతులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేపాక్షి ఆలయ చైర్మన్ పలు కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. అదేవిధంగా ప్రతి శుక్రవారం గర్భవతులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తానన్నారు. తన జీవితకాలం మాతృమూర్తులకు పౌష్టికాహారాన్ని అందజేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## చట్టబద్ధంగానే...పిల్లల దత్తత ఉండాలి

- అంతర్జాతీయ దత్తత మాసంపై...సంచార జాతి జనానికి అవగాహన
- అవేర్నెస్ క్యాంపులో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగరాణి

గోరంట్ల, నవంబర్ 21 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న సూపర్‌వైజర్



అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు

సత్యసాయి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రమీల ఆదేశాల మేరకు జిల్లా బాలల పరిరక్షణ అధికారి మహేష్ ఆదేశాల మేరకు శుక్రవారం సోమందేపల్లి ప్రాజెక్ట్ గోరంట్ల మండల పరిధిలో ఉన్నటువంటి గుడిసెలలో నివసిస్తున్న ప్రజలకు ఐసిడిఎస్ సిడిపిఓ శాంతలక్ష్మి సూచనలతో సూపర్‌వైజర్ నాగరాణి అధ్యక్షతన కౌన్సిలర్ శివలత అంతర్జాతీయ దత్తతమాసం గురించి వివరించడం జరిగింది. ఇందులో చట్టపరమైన దత్తత గురించి మరియు పిల్లలు లేని దంపతులకి చట్టపరంగా పిల్లలను దత్తత తీసుకోవడం గురించి తెలియజేయడమైంది. సెంట్రల్ అడాప్షన్ రీసోర్స్ అథారిటీ గురించి మరియు స్పెషలైజ్డ్ అడాప్షన్ ఏజెన్సీ గురించి గ్రామ ప్రజలకు పిల్లలను దత్తత తీసుకునే తల్లిదండ్రులు శారీరకంగా, మానసికంగా మరియు భావోద్వేగపరంగా స్థిరంగా, ఆర్థికంగా స్థోమత కలిగి ఉండాలని, వారికి ఎటువంటి ప్రాణాంతకమైన వైద్య పరిస్థితి ఉండకూడదని. ఒంటరి మగ తల్లిదండ్రులు మగ బిడ్డను మాత్రమే దత్తత తీసుకోవచ్చని, ఒంటరి మహిళా తల్లిదండ్రులు ఏ లింగానికి చెందిన బిడ్డనైనా దత్తత తీసుకోవచ్చని, వివాహిత దంపతులు ఏ లింగానికి చెందిన బిడ్డనైనా దత్తత తీసుకోవచ్చని వారికి ఇప్పటికే ఏ లింగానికి చెందిన బిడ్డ ఉన్నా లేకపోయినా దత్తత తీసుకోవచ్చని,. పిల్లలను దత్తత తీసుకోవడానికి కావాల్సిన పత్రాలు దత్తత తీసుకునేవారి వ్యక్తిగత గుర్తింపు పత్రాలు, చిరునామా రుజువు, వివాహ ధృవీకరణ పత్రం (వివాహితులైతే), వైద్య ధృవీకరణ పత్రాలు, మరియు ఆదాయ రుజువు పత్రాలపై అవగాహన కల్పించడం జరిగింది. నిరాదరణలో ఉన్నటువంటి పిల్లలను మరియు ముళ్ళ పొదల్లోని, చెత్తకుప్పలలోని పిల్లలను గుర్తించిన వెంటనే గ్రామ పరిధిలో ఉన్నటువంటి ప్రభుత్వ యంత్రాంగాలకు తెలియజేయాలని మరియు చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098కు తెలియజేయాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి



మాట్లాడుతున్న ఏపిటిఎఫ్ నేతలు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 21 ప్రభాతవార్త

ఏపీటీఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేశ్ అధ్యక్షతన స్థానిక ఉపాధ్యాయ భవన్‌లో శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ ప్రధాన కార్యదర్శి ఎస్ సిరాజుద్దీన్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి.నర్సింహులు ప్రసంగి స్తూ..గత రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇటీవల క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాల పునర్నిర్మాణంలో భాగంగా అన్ని సబ్జెక్టుల పాఠశాల సహాయకుల సమావేశం మండల కేంద్రాల్లో మాత్రమే నిర్వహించడం సబబు అయినప్పటికీ ఒక్కో పాఠశాల 20 నుండి 30 కిలో మీటర్ల దూరంలో ఉండడం వల్ల ఫేషియల్ అటెండెన్స్ వేయడానికి సమయం ఇవ్వాలని సెలవు రోజుల్లో పదవ తరగతి నూరు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని మినహాయించాలని గత సంవత్సరం నూరు రోజుల శిక్షణా కార్యక్రమంలో పని చేసిన ఉపాధ్యాయులకు నేటి వరకు సిసిఎల్ ఇవ్వలేదని తక్షణమే ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు.

### ముగిసిన మండల స్థాయి టీచ్ రీఫ్రెష్ శిక్షణా కార్యక్రమాలు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 21 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో నవంబర్ 20, 21 తేదీలలో రెండు రోజుల పాటు 31 మండల కేంద్రాల్లో అబ్జర్వర్స్‌గా గుర్తించబడిన 715 మంది ఉపాధ్యాయులకు శిక్షణ నిర్వహించారు. వీరికి జిల్లా స్థాయిలో శిక్షణ తీసుకున్న 63 మంది మాస్టర్ ట్రైనర్స్ శిక్షణ ఇచ్చారు. 28 అభ్యసనా సామర్థ్యాలపై పునశ్చరణ చేశారు. ఈ శిక్షణ తీసుకున్న అబ్జర్వర్స్ పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయుల బోధనను పరిశీలించి ఆన్లైన్‌లో నమోదు చేస్తారు. తద్వారా బోధనలో నాణ్యత పెరుగుతుంది. మండల స్థాయిలో జరిగిన శిక్షణా కార్యక్రమాలను ఆయా మండలాల విద్యాశాఖాధికారులు పర్యవేక్షించారు. అలాగే సమగ్ర శిక్ష ఎపిసి టి.శైలజ, ఎఎంఓ వేణుగోపాల్, సిఎంఓ చంద్రశే ఖర్, అసిస్టెంట్ ఎఎంఓలు ఫణిరాజ్, నారాయణస్వామి వివిధ మండలాలలో జరుగుతున్న శిక్షణా కార్యక్రమాలను పరిశీలించారు.

## పర్యవరణ పరిరక్షణ పచ్చదనం పెంపుపై ముగిసిన శిక్షణ కార్యక్రమం



గ్రీన్ అంబాసిడర్లతో మాట్లాడుతూ.. డిఎల్‌డిఓ నాగశివలింగ

శింగనమల, నవంబర్ 21 ప్రభాతవార్త

గత మూడు రోజులుగా మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో పర్యవరణ పరిరోణ, పచ్చదనం పరిశుభ్రత, పచ్చదనం పెంపొం దించడంపై మండలంలోని సర్పంచులు, ఉప సర్పంచులు, కార్యదర్శిలకు, పంచాయితీ కార్మికులకు, గ్రీన్ అంబాసిడర్లకు ఎంపిడిఓ భాస్కర్, డిప్యూటీ ఎంపిడిఓ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. చివరిరోజు పంచాయితీ కార్మికులు, గ్రీన్ అంబాసి దర్లు మండల కేంద్రంలోని చిన్న కాలువ వీధి, వాల్మీకి వీధి, అంబేద్కర్ కాలనీ, మెయిన్ బజార్, తహాశీల్దారు కాలనీ, దర్గా వీధి తదితర ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలు శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికీ వెళ్లి తడి ఇచెత్త, పొడి చెత్త సేకరణ చేశారు. ఈ కార్యక్రమాన్ని డిఎల్‌డిఓ నాగశివలీలా ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు గ్రామాల్లో పర్యవరణ పరిరక్షణకు పచ్చదనం పెంపుదలకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు విధిగా ఇంటికి ఒక మొక్కను నాటి దానిని సంరక్షించి పర్యవరణాన్ని పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని పంచాయితీ కార్యదర్శిలు, పంచాయితీ కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి సాకే శైలజానాథ్‌కు మాతృవియోగం

### - సంతాపం తెలిపిన వైఎస్ఆర్‌సిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి - పలువురు వైఎస్ఆర్‌సిపి నాయకులు



సాకే గంగమ్మకు నివాళులు అర్పిస్తున్న వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

శింగనమల, నవంబర్ 21 ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ డా.సాకే శైలజానాథ్ మాతృమూర్తి సాకే గంగమ్మ శుక్రవారం ఉదయం మృతి చెందారు. సాకే శైలజానాథ్ తల్లి సాకే గంగమ్మపట్ల మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు వైఎస్ .జగన్‌మోహన్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. శైలజానాథ్ కుటుంబ సభ్యలకు నా ప్రగాఢ సా నుభూతి తెలియజేస్తున్నానని, గంగమ్మ ఆత్మకు శాంతిత చేకూరా లని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. వైఎస్ఆర్ సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, తాడిపత్రి నియోజకవర్గ సమన్వయ కర్త పెద్దారెడ్డి, వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి తరిమెల వంశీగోకు ళ్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి, రైతు విభాగం జిల్లా అధ్యక్షు లు వై.నారాయణరెడ్డి, సింగనమల మండలకన్వీనర్ పూల ప్రసాద్, గార్లదిన్నె మండల కన్వీనర్ యల్లారెడ్డి, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## .గార్లదిన్నె పీహెచ్సీపై అదనపు వైద్యాధికారి ఆకస్మిక తనిఖీ



గార్లదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా అదనపు వైద్యాధికారి డా. బి. జయలక్ష్మి.

గార్లదిన్నె నవంబర్ 21ప్రభాతవార్త: గార్లదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా అదనపు వైద్యాధికారి డా. బి. జయలక్ష్మి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీహెచ్సీ పరిధిలో జరుగుతున్న కుష్ఠు వ్యాధి ఇంటింటి సర్వేపై వివరాలు ఆరాతీశారు. ఈ సందర్భంగా డా. జయలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఇంటికీ వెళ్లి కుష్ఠు వ్యాధి లక్షణాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి. అనుమాని తులను వెంటనే గుర్తించి ఉన్నతాధికారులకు సమా చారం ఇవ్వాలి. సర్వే కార్యక్రమం కచ్చితంగా అమలవాలని సిబ్బందికి సూచించారు. పీహెచ్సీ వైద్యాధికారులు కార్యక్రమాన్ని సమర్థంగా పర్యవేక్షించాలని ఆదేశించారు.తరువాత పీహెచ్సీలోని డ్రగ్ స్టోర్‌ను తనిఖీ చేసి ఔషధాల నిల్వలు, రికార్డులను పరిశీలించారు.డా. ఉదయ్,సిహెచ్ఓ లోకనాథ్, పి.ఎం.ఓ నాగన్న డిస్ట్రిక్ట్ సూపర్‌వైజర్, హెల్త్ సూపర్వైజర్లు నరసమ్మ, కృష్ణమోహన్, ఫార్మసీ ఆఫీసర్, ల్యాబ్ టెక్నీషియన్, స్టాఫ్ నర్సులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గార్లదిన్నెలో ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమం



ప్రత్యేక పరిశుభ్రత పనులను అధికారులు పర్యవేక్షిస్తున్న దృశ్యం..

గార్లదిన్నె నవంబర్ 21 ప్రభాతవార్త: గార్లదిన్నె గ్రామంలోని అన్ని వార్డు ల్లో శుక్రవారం ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, గార్లదిన్నె -1, 2 సచివాలయ సిబ్బంది, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల గ్రీన్ అంబాసిడర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చెత్త సేకరణ రిక్షా లు, వ్యర్థాల బుట్టలు ఏర్పాటు చేసి గ్రామంలో పరిశుభ్రతపై ప్రజలకు అవగా హన కల్పించారు. తదుపరి ఎంపిడిఓ కార్యాలయంలో గ్రీన్ అంబాసిడర్లకు పరిశుభ్రత చర్యలపై శిక్షణ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు..

## సివిల్స్ (ప్రిలిమనరీ, మెయిన్స్) పరీక్షలకు ఉచిత శిక్షణ

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 21 ప్రభాతవార్త

వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ విజయవాడ సంచాలకుల వారి ఆదేశాల మేరకు యూ.పి.యస్.సి. నిర్వహించే సివిల్స్ ప్రిలిమనరీ, మెయిన్స్ పరీక్షలకు అర్హత గల అనంతపురము జిల్లా వాసులకు వెనుకబడిన తరగతులు (బి.సి), షెడ్యూల్డ్ కులాలు (యస్.సి), షెడ్యూల్డ్ తెగలకు (యస్. టి) చెందిన అభ్యర్థులకు విజయవాడలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు అనంత పురము ఆంధ్రప్రదేశ్ బి.సి. స్టడీసర్కిల్ సంచాలకులు కుష్బూ కొఠారి తెలిపా రు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 25వ తేదీలోపు బి.సి. స్టడీసర్కిల్ అనంతపురము కార్యాలయములో దరఖాస్తులు ఇవ్వాలని పేర్కొన్నారు. డిసె ంబర్ 5వ తేదీన స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించబడును. అందులో ఉత్తీ ర్ణులైన వారికి మెరిట్ ఆధారంగా విజయవాడలో శిక్షణ ఇవ్వబడును. ఇందులో బి.సి 66శాతం, యస్.సిలు 20శాతం, యస్.టి.14శాతం రిజర్వేషన్ ప్రాతి పదికన ఎంపిక చేస్తారు. ఎంపికైన వారికి బి.సి. భవన్, గొల్లపూడి, విజయవాడ, యన్.టి.ఆర్. జిల్లాలో తరగతులు నిర్వహించబడును. శిక్షణ కాలములో విద్యార్థులకు ఉచిత వసతి, భోజనము, ఉచిత స్టడీ మెటిరియల్స్ ఇవ్వబ డును అని తెలిపారు. సివిల్స్ ప్రిలిమనరీ, మెయిన్స్ పరీక్షలకు దరఖాస్తు చేయు అభ్యర్థులు తమ బయోడేటాతో పాటు పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ మార్కు లిస్టులు, కుల ధృవీకరణ పత్రము, ఆదాయ ధృవీకరణ పత్రము (తల్లిదండ్రుల వార్షిక అదాయము రూ.1,00,000/ లోపు మాత్రమే), ఆధార్ కార్డు, బ్యాంక్ పాసు బుక్కు, 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జతపరచి నేరుగా ఆంధ ప్రదేశ్ బి.సి. స్టడీ సర్కిల్, జిల్లా కలెక్టరు వారి కార్యాలయము దగ్గర, పెన్నార్ భవన్ ప్రక్కన, అనంతపురము కార్యాలయము నందు మీ దరఖా స్తులు అందజేయవలెను. మరిన్ని వివరాలకు నేరుగా కార్యాలయములో గాని, ఫోన్ నెంబర్లు 9550250770లో సంప్రదించగలరని తెలియజేశారు.

## సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులు, వసతి గృహ సంక్షేమ అధికారులతో సమీక్షా సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ డైరెక్టర్ ఖుష్బూ కొఠారి

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 21 ప్రభాతవార్త

అనంతపురము జిల్లా బీసీ స్టడీ సర్కిల్‌లో, బీసీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ఖుష్బూ కొఠారి ఆధ్వర్యంలో సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులు, వసతి గృహ సంక్షేమ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో మాట్లాడిన డిప్యూటీ డైరెక్టర్ ఖుష్బూ కోఠారి, వసతి గృహాల నిర్వహణలో పారదర్శకత, బాధ్యత, సమర్థత అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్ని సంక్షేమ శాఖల (బిసి, ఎస్సీ, ఎస్టీ, డిడబ్ల్యూ, ఎండబ్ల్యూ) సమన్వయపూర్వక నిర్వహణ కోసం రూపొందించిన ప్రత్యేక యాప్ హెచ్‌పిటిఎస్‌లో వసతి గృహాలకు సంబంధించిన వివరాలు తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని సూచించారు. అలాగే, యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్న ఫోటోలు, సమాచారం కృత్రిమ మేధ స్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలి జెన్స్-ఎఐ) ద్వారా పరిశీలించబడతాయని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అన్ని వసతి గృహ సంక్షేమ అధికారులు తమ విధులను పూర్తి బాధ్యతతో, నిజాయితీతో, నిబద్ధతతో నిర్వర్తించాలని ఆదేశించారు. విద్యార్థుల సంక్షేమం, ఆహార నాణ్యత, హాస్టల్ మెయింటెనెన్స్, పారిశుధ్యం, రికార్డుల నిర్వహణ వంటి అంశాలలో నిర్లక్ష్యం చోటు చేసుకో రాదని ఆమె అన్నారు. అదనంగా, హాస్టళ్ల యొక్క పర్ఫార్మెన్స్ అప్రైసల్ వ్యవస్థపై స్పష్టమైన అవగాహన కల్పిం చారు. తరువాత సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా పూర్తి అద నపు బాధ్యతలు నిర్వహిస్తు న్నందున, మధ్యాహ్నా సమ యంలో సాంఘిక సంక్షేమ శాఖ కు చెందిన అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్లు మరియు హాస్టల్ వెల్ఫేర్ అధికారులతో కూడా ఇదే అంశాలపై సమీక్షా సమా వేశం నిర్వహించారు.

## గ్రామీణ వ్యవస్థను మరింత సుస్తిరం చేయటమే లక్ష్యం - ఎంపిడిఓ తేజోష్ణ

### - పచ్చదనాన్ని పెంపొందించటం పర్యావరణాన్ని పరిరక్షించటంపై శిక్షణ



స్వచ్ఛ రథం ద్వార వస్తువుల కొనుగోలుపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం.



పరిసరాల పరిశుభ్రత పనులను పర్యవేక్షిస్తున్న ఎంపిడిఓ తేజోష్ణ.

పామిడి, నవంబర్ 21 ప్రభాతవార్త

పర్యావరణ, ఆర్థిక, సామాజిక సమస్యలను పరిష్కరించటం ద్వార గ్రామీ ణ వ్యవస్థను మరింత సుస్థిరం చేయటమే ప్రభుత్వ లక్ష్యం అని ఎంపిడిఓ తేజోష్ణ పేర్కొన్నారు. ఆర్‌జిఎస్‌ఏ కార్యచరణ ప్రణాళిక మేరకు ఎల్ఎస్‌డిజి థీమ్-5లో బాగంగా శుక్రవారం మండల పరిధిలోని ఎద్దులపల్లి ఎస్‌డబ్ల్యూ పిసి షెడ్ వద్ద పచ్చదనాన్ని పెంపొందిచంటం పర్యావరణాన్ని పరిరక్షిం చటంపై ఎంఆర్‌సి, గ్రీన్ అబాసిడర్లకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. పరిశుభ్రత అంటే కేవలం చెత్తను తొలగించటం కాదని ఆరోగ్యం, నీటి సంరక్షణ, జీవన ప్రమాణాలను మెరుగుపరచటం కూడా అందులో బాగమే నని తెలిపా రు. చెట్ల పెంపకం, పచ్చదనం పెంచటం, సేంద్రీయ వ్యవసా యం, గ్రామ పర్యావరణ వ్యవస్థలు, జీవవైవిధ్యాన్ని పరిరక్షించటం, నూతన, పునర ుత్పాదక ఇందన వనరుల వాడకం, పర్యావరణ అనుకూల ఆవిష్క రణలను ప్రోత్సహించటం పరిశుభ్ర మైన పచ్చని గ్రామం థీమ్ లక్ష్యం అన్నారు.

చెత్త రహిత గ్రామాలు, పరిస రాల పరిశుభ్రత, ఓపెన్ డెఫెకేషన్ నిర్మూలన ఇతరత్ర అంశాలపై ప్రత్యేక శిక్షణ అనంతరం గ్రామంలోని వివిధ వార్డుల్లో పరిసరాల పరిశుభ్రతను చేపట్టారు. హక్కులు, వర్తిం చనున్న ఆరోగ్యభీమా పథకాలపై గ్రీన్ అంభాసిడర్లు, గ్రీన్ గార్డులకు. స్వచ్ఛ రథం ద్వార మీకు కావాల్సి న వస్తువుల కొనుగోలుకు ఇవ్వాల్సి న పరికరాలపై అవగాహణ కల్పించారు. ఈకార్యక్ర మంలో డిప్యూటీ ఎంపిడిఓ అశ్వర్థమ నాయుడు, డిపిఆర్‌సి వరల క్ష్మి, గ్రామపంచాయతీల కార్యదర్శులు, ఎంఆర్ సిలు, గ్రీన్ అంభాసిడర్లు, గ్రీన్ గార్డులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## 23న తోపుదుర్తి కుటుంబ వివాహానికి వైఎస్ జగన్ రాక

### రాప్తాడు లో వివాహ వేదిక పరిశీలించిన తలశిల రఘురాం

### సందడి సందడిగా తోపుదుర్తి

అనంతపురం, నవంబర్ 21, (ప్రభాతవార్త బ్యూరో)

రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కుటుంబంలో పెళ్లి సందడి నెలకొంది. తమ కుటుంబంలో జరిగే పెళ్లి నీ అంగరంగ వైభవంగా జరపాలని మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరులు, రాప్తాడు ప్రాంత వైసిపి నాయకులు భారీ సన్నాహాలు చేస్తున్నారు.మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 23న రాప్తాడు కు రానున్నారు. రాప్తాడు సమీపంలో జరిగే మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సిపి సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సోదరుడు, వైఎస్సార్‌సిపి నాయకుడు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి కుమార్తె డాక్టర్ మోక్షిత రెడ్డి, డాక్టర్ తేజేశ్వర్ రెడ్డిల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించనున్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రానున్న నేపథ్యంలో మంగళవారం మాజీ సీఎం వైఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలశిల రఘురాం వివాహ వేదిక, హెలిప్యాడ్ ప్రాంత్రాలను పరిశీలించారు. మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి, డీఎస్పీ వెంకటేశులు, సీఐ శ్రీహర్ష, కలిసి తలశిల రఘురాం పర్యటించారు. జాతీయ రహదారి నుంచి లింగనపల్లికి వెల్లేదారిలో బొమ్మేపర్తి సచ్చిదానందస్వామి ప్రవేశద్వారం సమీపంలో హెలిప్యాడ్ ఏర్పాటుకు పరిశీలించారు. ఇక్కడి నుంచి రాప్తాడు ప్రాంతంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వివాహ వేదిక వద్దకు కారులో వెళ్లేలా పరిశీలించారు. అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున రానున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తుకుండా తీసుకోవాల్సి న చర్యలపై పోలీసు అధికారులతో చర్చించారు..కాగా మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి స్వగ్రామైన ఆత్మకూరు మండలం తోపుదుర్తి గ్రామంలో శుక్రవారం పెళ్లి సందడి నెలకొంది. వైసీపీ నాయకుడు తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి కుమార్తె డాక్టర్ మోక్షిత రెడ్డి నీ పెళ్లి కుమార్తె చేసే కార్యక్రమం బంధువులు, అభిమానులతో కలిసి అంగరంగ వైభవంగా జరిగింది.. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు హాజరయ్యారు .

## అవకాశం ఉన్న ప్రతి ఇంటిపై సోలార్ ప్యానల్స్ ఉండాలిపీఎం సూర్య ఘర్ పథకం పై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించండి..మెప్మా అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే దగ్గుపాటి



మెప్మా అధికారుల సమీక్షలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం నవంబర్ 21 ప్రభాతవార్త

అవకాశం ఉన్న ప్రతి ఇంటిపై పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి కనిపించాలని మెప్మా అధికారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. శుక్రవారం తన క్యాంప్ కార్యాలయంలో మెప్మా అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ప్రధానంగా పీఎం సూర్య ఘర్, స్ట్రీట్ ఫుడ్స్, తృప్తి క్యాంటీన్ల ఏర్పాటుపై చర్చించారు. ఇప్పటి వరకు ఎంత మంది పీఎం సూర్య ఘర్ పథకానికి దరఖాస్తు చేసుకున్నారు.. ఎంత మంది యూనిట్స్ ఏర్పాటు చేసుకున్నారన్నది ఆరా తీశాడు. క్షేత్ర స్థాయిలో ప్రతి గృహ వినియోగదారునికి ఈ పథకంపై అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా దీని పై అందిస్తున్న సబ్సిడీలు, ఎస్సీ, ఎస్టీలకు ఉన్న రాయితీల గురించి తెలియజేయాలన్నారు. దీని వలన విద్యుత్ బిల్లులు పూర్తిగా తగ్గుతాయన్నారు. అదనపు వాట్‌ల సామార్థంతో ఏర్పాటు చేసుకుంటే విద్యుత్ ప్రభుత్వానికి విక్రయించవచ్చన్నారు. ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరోవైపు మహిళా పారిశ్రామికవేత్తలకు స్వయం ఉపాధి కల్పించడానికి తృప్తి క్యాంటీన్లను ప్రభుత్వం తీసుకొస్తోందన్నారు. డ్వాక్రా మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించేందుకు మెప్మా, ఇతర సంస్థలు పెట్టుబడి, కంటైనర్లు, యంత్రాలు వంటి అవసరా లకు సహాయం చేయనున్నట్టు చెప్పారు. వీధి వ్యాపారులకు ఆధునిక, సాంకేతికతతో కూడిన అంగళ్లను ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం తీసుకొ చ్చిన స్మార్ట్ స్ట్రీట్ మార్కెట్ పథకం కింద లబ్ధిదారులను ఎంత మందిని ఎంపిక చేశారన్నది తెలుసుకున్నాడు. పథకం యొక్క ప్రయోజాలను వారికి వివరించి.. లబ్ధిదారుల జాబితా లను సిద్ధం చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించాడు.

## గత ఐదేళ్ల వైసీపీ పాలనంతా కక్షలు, కార్పణ్యాలే

### ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎమ్మెల్యే దగ్గుపాటి



ప్రజా వేదిక అర్జీలను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం నవంబర్ 21 ప్రభాతవార్త

గత ఐదేళ్ల వైసిపి పాలన కక్షలు, కార్పన్యాలతో సాగిందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలు చేశారు. అర్బన్ టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఆయన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. టిడిపి నాయకులతో కలిసి ప్రజలు, కార్యకర్తలు నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రతి ఒక్కరితో ఓప్పిగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఇందులో టిడ్కో నిర్మాణాలు, పింఛన్లు, రేషన్ కార్డులు తొలగింపు, వైసిపి నాయకులు తమ భూములు కబ్జా చేస్తున్నారన్న ఫిర్యాదులు వచ్చాయి. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ గత ప్రభుత్వంలో టిడ్కో ఇళ్లను సర్వనాశనం చేశారని విమర్శలు చేశారు. 2014 నుంచి2019 వరకు ఎక్కడి వరకు నిర్మాణాలు ఉన్నాయో.. అక్కడికే పరిమితం చేశారన్నారు. వీటిపై రుణాలు తీసుకొని అప్పులు కూడా పెట్టి పోయారంటూ విమర్శలు చేశారు. రాష్ట్రం ఆర్థికంగా లోటులో ఉన్నప్పటికీ టిడ్కో ఇళ్ల నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. మార్చి చివరి నాటికి ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. అలాగే కొందరు వైసీపీ నాయకులు అమాయకుల భూములను కబ్జాలు చేస్తున్నారని.. వీటి పై చట్టపరంగా ముందుకు వెళ్తామన్నారు. గత ప్రభుత్వం 11 లక్షల కోట్ల రూపాయల అప్పులు పెట్టిపోవడం వల్ల ఆర్థికంగా సమస్యలు ఉన్నాయని.. అందుకే కొన్ని హామీల అమలు ఆలస్యం జరుగుతోందన్నారు. నడిమి వంక, మరువ వంక ప్రొటెక్షన్ వాల్స్ కూడా త్వరలోనే నిర్మాణం చేపడతామన్నారు. వర్షాల కారణంగా డంపింగ్ యార్డ్ లో చెత్త తరలింపు ఆలస్యమైందని.. ఈ ప్రక్రియ ప్రస్తుతం వేగంగా సాగుతోందన్నారు. ఇక్కడ ఉన్న చెత్తనంతా పూర్తిగా తొలగి ంచి ఒక పార్కు కూడా ఏర్పాటు చేయబోతున్నట్లు చెప్పారు. నగర ంలో ఎప్పుడు లేని విధంగా రోడ్లు, డ్రైనేజీలు వంటి అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతు న్నాయని ఎమ్మె ల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పో తుల లక్ష్మీనరసింహులు, రంగా చారి, కడియాల కొండన్న టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత



భాధితులను పరామర్శిస్తున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత

అనంతపురం సిటీ, నవంబర్ 21 ప్రభాతవార్త

నగరంలోని రామ్‌నగర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై జరిగిన ప్రమాద బాధితులను వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఫ్లైఓవర్ బ్రిడ్జిపై టీడీపీ నేతలు నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్ల నగరానికి చెందిన బాషా, ఇబ్రహీంలు తీవ్రంగా గాయపడ్డారు. విషయం తెలుసుకున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యులకు ఈ సందర్భంగా ఆయన సూచించారు. అదే విధంగా నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ సిఐకి ఫోన్ ద్వారా ఆయన సూచించారు. బాధిత కుటుంబీకులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట పలువురు నేతలు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి డాక్టర్ శైలజానాథ్ మాతృమూర్తి మృతి

### - నివాళులు అర్పించిన సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి



సాకే గంగమ్మకు నివాళులు అర్పిస్తున్న బొమ్మన శ్రీరామి రెడ్డి

శింగనమల, నవంబర్ 21 ప్రభాతవార్త

మాజీ మంత్రి నియోజకవర్గ సమన్వయ కర్త డాక్టర్ సాకే శైలజానాథ్ మాతృమూర్తి సాకే గంగమ్మ(76) శుక్రవారం తెల్లవారు జామున తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసు కున్న సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బొమ్మన శ్రీరామిరెడ్డి, జిల్లా కేంద్రంలోని సాకే శైలజానాథ్ నివాసానికి వెళ్లి సాకే గంగమ్మ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ.. సాకే గంగమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యు లకు దేవుడు ధైర్యం ప్రసాదించాలని కోరుతూ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు. ఆయన వెంట భాస్కర్‌రెడ్డి, వైఎస్ఆర్‌సిపి ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు నాయక్, ముచ్చుకోట శ్రీకాంత్‌రెడ్డి, శివపురం తిరుపతయ్య, ఎల్.రాజు, దిద్దుకుంట భాస్కర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

**జర్నలిస్టు మునెప్పను పరామర్శించిన బొమ్మనశ్రీరామిరెడ్డి :**

మండల సాక్షి విలేకరిగా విధులు నిర్వర్తిస్తున్న ఆర్.మునెప్ప మాతృమూర్తి ఆర్.లక్ష్మమ్మ(80) గురువారం మధ్యాహ్నం తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి శుక్రవారం వారి నివాసానికి వెళ్లి లక్ష్మమ్మ భౌతికకాయానికి నివాళులుల అర్పించారు.

## బోధన నాణ్యతలో మెరుగుదల కొరకే టీచ్ టూల్

### - ఎంఈఓ నరసింహరాజు



శిక్షణకు హాజరైన ఉపాధ్యాయులతో ఎంఈఓ నరసింహరాజు

శింగనమల, నవంబర్ 21 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సాల్ట్ ప్రోగ్రాంలో భాగంగా ప్రవేశ పెట్టిన టీచ్‌టూల్ అబ్జర్వేషన్ కార్యక్రమం రెండు రోజుల పాటు ఫలప్రదంగా జరిగిందని శింగనమల మండల విద్యాధికారి ఎంఈఓ నరసింహరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల విద్యా విధానాలు, తరగతుల నిర్వహణ, విద్యార్థుల ప్రతిస్పందనలు, బోధన ఉపకరణాలకు సంబంధించి గ్రేడింగ్ ఇచ్చే విధానాన్ని తెలియజేయడంతోపాటు లోపాలను సరిచేసుకునే అవకాశాలను ఇస్తూ ఇన్‌సర్వీస్ టీచర్లు ఈ టీచ్ టూల్ కార్యక్రమాన్ని సద్వినియోగం పరుచుకుంటే ఇంకా మెరుగైన విద్యను అందించ గలరని తెలిపారు. రీసోర్స్ పర్సన్‌గా హెచ్‌ఎం ముబినా, బివి విజయ్‌కుమార్ చక్కగా వివరించారని ఆయన పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 శివ ప్రసాద్ పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఆవాస్ యోజనకు దరఖాస్తు చేసుకోండి

### - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, నవంబర్ 21 ప్రభాతవార్త

నియోజకవర్గంలోని పేద ప్రజలు పక్కా ఇల్లు లేని వారు ఇల్లు నిర్మించుకోవడానికి భూమి లేనివారు ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పిఎంఏవై) పథకానికి దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. శుక్రవారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేదల సంక్షేమం కోసం ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ప్రారంభించారని, అర్హులైన వారు ఈ నెల 30తేదీలోపు దరఖాస్తు చేసుకోవా లన్నారు. నియోజకవర్గ పరిధిలోని అర్హులైన గృహ లబ్దిదారులకు పొజిషన్ సర్టిఫికెట్ ఈ నెల ఆఖరిలోపు జారీ చేయాలని మండల రెవెన్యూ అధికారికి తక్షణ ఆదేశాలు జారీ చేయాలని ఆమె ఆర్డిఓను ఆదేశించారు. గృహస్థలం లేని లబ్దిదారులను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం సూచించిన ప్రకారం ఇంటి స్థలం మంజూరు చేయాలి, ముందుగా లబ్దిదారుల సర్వే పూర్తి చేసి వారికి సొంత స్థలం లేదని దృవీకరణ చేయాలని తహాశీల్దారుకు తెలిపారు. పంచాయితీ రాజ్ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు ఆవాజ్ ప్లస్ దృవీకరణ పనులు ఈ నెల ఆఖరిలోపు పూర్తి చేయాలని, ఏవైనా పెండింగ్‌లో ఉంటే సంబంధిత ఇంజినీరింగ్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకుంటామన్నారు. గృహాల మంజూరులో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాల ని సర్వే వివరాలు, డబుల్‌చెక్ చేయా లన్నారు. గ్రామాల వారీగా పెండింగ్ హౌసింగ్ అప్లికేషన్లు లేకుండా చూడా లని, ఏవైనా ఇబ్బందులు ఉంటే సంబంధిత ఎంపిడిఓ దృష్టికి తీసుకు రావాల న్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం గృహ అవసరాలు 6113 ఉండగా ఇప్పటి వరకు 2309 మాత్రమే ఎంట్రీలు పూర్తి అయ్యాయని, ఇంకా 3804 సర్వేలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. నియోజకివర్గంలోని పేద కుటుంబాలు ఇంటి కోసం, ఇంటి స్థలం కోసం ఇప్పటికీ దరఖాస్తు చేయనట్లైతే ఈ నెల 30లోపు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని, ఇప్పు డు దరఖాస్తు చేయనివారికి 2029 సంవత్సరానికి ముందు ఇంటి మంజూరు అవకాశం లేదని, ఈ సూచనలను గమనించాలన్నారు.

## పదోన్నతులు పొందిన ఉద్యోగులు జడ్పికి గుర్తింపు తీసుకురావాలి

### - జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ



పదోన్నతుల ఉత్తర్వులు అందిస్తున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ, నవంబర్ 21 ప్రభాతవార్త

పదోన్నతులు పొందిన ఉద్యోగులు జిల్లా పరిషత్‌కు గుర్తింపును తీసుకురావాలని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ సూచించారు. జిల్లా పరిషత్ పరిధిలో పని చేస్తున్న 9 మంది సీనియర్ అసిస్టెంట్లకు ఏఓలుగా పదోన్నతులు కల్పిస్తూ శుక్రవారం జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ ఉత్తర్వులను అందజేశారు. పదోన్నతులు పొందిన వారిలో రవికి బ్రహ్మసముద్రం, లెక్కలు శ్రీనివాసులుకు జడ్పి కార్యాలయం, పూర్ణ కలంధర్‌కు వజ్రకరూరు ఎంపిపి కార్యాలయం, కెటి శ్రీధర్ శర్మకి గంగవరం పల్లి, భీమలింగేశ్వర స్వామికి రొద్దం, అశోక్‌కుమార్‌రెడ్డికి నల్లచెరువు, ఏకాంబరేశ్వరయ్యకు గోరంట్ల, అబ్దుల్ రహీంకు గుడిబండ, సురేష్‌రెడ్డికి తాడిమర్రి ఏఓలుగా పదోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. గతంలో ఎన్నడు లేని విధంగా తమ పాలక వర్గ ఆధ్వర్యంలో అటెండర్ స్థాయి నుంచి ఎంపిడిఓ స్థాయి వరకు పదోన్నతులు కల్పించామన్నారు. ప్రతి ఉద్యోగి జిల్లా పరిషత్‌కు మంచి పేరు తీసుకొచ్చేలా పని చేయాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. కార్యక్రమంలో జడ్పి సీఈఓ శివశంకర్, డిప్యూటీ సీఈఓ వెంకట సుబ్బయ్యతోపాటు కార్యాలయ ఏఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లండి



మాట్లాడుతున్న మంత్రి సవితమ్మ

సోమందేపల్లి, నవంబర్ 21 ప్రభాతవార్త

ప్రజలకు ప్రభుత్వం అమ లు చేస్తున్న పథకాల వివరా లు, వాటి ప్రయోజనాలు విస్తృ తంగా ప్రజలకు తెలియజే యా లని మంత్రి సవితమ్మ పేర్కొ న్నారు శుక్రవారం పార్టీ క్లస్టర్ ఇంచార్జిలకు సమావేశం ఏర్పాటు చేశారు. పెను కొండలో క్యాంపు కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయడం ప్రతి నాయకుడి బాధ్యత. ప్రజలకు వాటి ప్రయోజనాలు సమగ్రంగా అందు తున్నాయా లేదో క్షుణ్ణంగా పరిశీలించాలని,. అమలు ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలి" అని చెప్పారు. అలాగే సోషల్ మీడియా వేదికగా వైసీపీ పార్టీ చేసే తప్పుడు ప్రచారాలను నిరంతరం తిప్పికొట్టడం ముఖ్యమని తెలిపారు.

## కిల్లి మంజారో పర్వతారోహకురాలు కుసుమకు అభినందనలు

### - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



కుసుమకు ఆర్థిక సాయం అందిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, నవంబర్ 21 ప్రభాతవార్త

నియోజకవర్గ పరిధిలోని నార్పల మండలం దుగుమర్రి గ్రామానికి చెందిన 19 ఏళ్ల కుసుమ కొద్దిరోజుల క్రితం దక్షిణాఫ్రికా దేశంలోని కిల్లిమంజారో పర్వతాన్ని అధిరోహించి మన దేశ, రాష్ట్ర కీర్తిని కిల్లి మంజారో పర్వతం మీద చాటి చెప్పి తిరిగి గ్రామానికి విచ్చేసిన విషయాన్ని తెలుసుకుని కుసు మను, ఆమె కుటుంబ సభ్యులను శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయానికి ఆహ్వానించి కుసుమను ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆహ్వానించి ఆర్థిక సాయాన్ని అందించారు. అనంతరం కుసుమ మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో ఎవరెస్ట్ పర్వతాన్ని అధిరోహిం చడమే తన లక్ష్యమని, కుసుమ తెలిపారు. ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ.. ఎవరెస్టు పర్వతాన్ని అధిరోహించడానికి కూటమి ప్రభుత్వం తరుపున అవసరమైన సహాయ సహ కారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. మహిళలు ఎందులోనూ తక్కువ కాద ని చాటుతున్న కుసుమకు హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు.

## వైద్య విద్య ప్రైవేటీకరణ వద్దు ప్రభుత్వ వైద్యమే ముద్దు

### - మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి



కోటి సంతకాలను సేకరిస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి

బెలుగుప్ప, నవంబర్ 21 ప్రభాతవార్త

విద్య, వైద్యం ప్రైవేటీకరణ వద్దు.. ప్రభుత్వ విద్య, వైద్యమే ముద్దు అని మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్‌సిపి సమన్వయ కర్త వై.విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయానికి వ్యతిరేకంగా వైఎస్ఆర్‌సిపి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్‌సిపి అధినేత వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో చేపట్టిన ప్రజా ఉద్యమంలో భాగంగా శుక్రవారం గుం డ్లపల్లి గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వై.విశ్వేశ్వర్‌రెడ్డి హా జరై ప్రజల నుంచి సంతకాలను సేకరించారు. అనంతరం ఆయ న మాట్లాడు తూ.. ప్రజా ఆరోగ్యాన్ని చంద్రబాబునాయుడు నేతృ త్వంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం దెబ్బతీస్తోందన్నారు. ఐదేళ్లలో వైఎస్ఆర్‌సిపి పాలనలో వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రూ.8480కోట్లు 17 కొత్త మెడికల్ వైద్య కళాశాలల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. వైద్య కళాశాలలను చంద్రబాబు నాయుడు నీరు గారుస్తూ ప్రజలకు ఆరోగ్య భద్రత లేకుండా చేస్తున్నారని మండి పడ్డారు. ప్రతి జిల్లాకు ఒక బోధన ఆసుపత్రి ఉండాలన్న సంకల్పంతో తెచ్చిన వైద్య కళాశాలను ప్రైవేట్ పరం చేస్తే చంద్రబాబు తన బినామీలకు 60 సంవత్సరాలకు లీజుకు కట్టబెట్టారు. ప్రజా వైద్యం ప్రజల హక్కు అని, ప్రజల ఆస్తులను ఎప్పటికీ ప్రజలకే చెందాలన్నారు. చంద్రబాబు ప్రైవేట్ అంటే మోజు ఎక్కువని అందుకే వైద్య కళాశాలలను, అటు విశాఖలో ఏర్పాటు చేసిన స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేట్ పరం చేస్తున్నాడని తెలిపారు. చోరీ కేసులో రైల్వే సిఐ సతీష్‌కుమార్ అనుమానాస్పదంగా మృతి చెందగా దానిని వైఎస్ఆర్‌సిపి హత్య చేయించారని దుష్ప్రచారం చేస్తుండటం దారుణమన్నారు. ఇది తప్పని ఖండించి నందుకు వైఎస్ఆర్‌సిపి నేత కారమూరి వెంకటరెడ్డిపై అక్రమ కేసులు పెట్టి నిర్బంధించాలని చూడగా కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. ప్రభుత్వానికి మొట్టికాయ వేసిం దన్నారు. విజయవాడలో అంబేద్కర్ స్మృతివనం పూర్తిగా బురదమయం కావడంతో దానిని చూడటానికి వెళ్లే వారిని వెళ్లనీయకుండా చేస్తున్న చంద్రబాబునాయుడు హై కోర్టు ఆదేశాల మేరకు వారం రోజుల్లో రాజా ్యంగ నిర్మాత అంబేద్కర్ స్మృతి వనాన్ని పర్యటక ప్రదేశంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మచ్చన్న, రాష్ట్ర బిసి సమన్వయకర్త శ్రీనివాసులు, ఎంపిటిసి వెంకటరెడ్డి, సర్పంచు పురుషోత్తం, రామిరెడ్డి, బాబునాయక్, రమేష్, వెంకటేషులు, గోవిందరెడ్డి, రమేష్ నాయక్, జడ్పి టిసి త్రిలోక్‌నాథ్‌రెడ్డి, వైఎస్ఆర్‌సిపి ఈరన్న, కరుణాకర్, ప్రసాద్, భీమన్న, వైఎస్ఆర్‌సిపి మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




తాడపత్రి పట్టణంలోని ఏఎన్ఆర్ ఫంక్షన్ హాల్లో శుక్రవారం రాత్రి జరిగిన మాధవరెడ్డి, ప్రతిమ ల వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి.. వైసీపీ జిల్లా నాయకులు నార్పల సత్యనారాయణ రెడ్డి, వెంకట్రెడ్డిపల్లె పుల్లారెడ్డి, నారాయణపురం జగన్మోహన్ రెడ్డి, వీరాపురం అనిల్ రెడ్డి,భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదిస్తున్న దృశ్యం.

## నేడు పుట్టపర్తికి రానున్న భారత రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి

### -రెండు రోజుల పాటు పుట్టపర్తిలో గడపనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రినారాలోకేష్









పుట్టపర్తి, నవంబర్ 21, ప్రభాతవార్త

భగవాన్ సత్య సాయిబాబా శత జయంతి వేడుకలలో భాగంగా శనివారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్ర పతి రాధాకృష్ణ, ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యశాఖ, ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి నారాలోకేష్‌లు పుట్టపర్తి రానున్నట్లు అధికార వర్గాలు తెలియజేశాయి. అధికారులు అందించిన మేరకు వారి పర్యటన వివరాలు ఇలా ఉన్నాయి. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం ఉదయం 09:45 గంటలకు పుట్టపర్తి శ్రీసత్యసాయి విమానాశ్రయంకు చేరుకోనున్నారు. ఆయన ఉదయం 10:30 నుండి 10:40 గంటలకు విమానాశ్రయంలోనే వేచి ఉండి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు స్వాగతంపలకి అటు పిమ్మట ఉదయం 11:00 గంటలకు శ్రీసత్యసాయి ప్రశాంతినిలయం చేరుకొని భగవాన్ సత్యసాయి బాబా మహాసమాధిని ప్రత్యేకంగా దర్శించుకోని శతజయంతి ఉత్సవాల్లో పాల్గొంటారు. అనంతరం 12:10 గంటలకు రాష్ట్రపతితో కలసి సత్యసాయి విమానాశ్రయం చేరుకొని రాష్ట్రపతికి వీడ్కోలు పలకడం జరుగు తుంద న్నారు. అనంతరం 12:30 గంటల నుండి మధ్యాహ్నం 03:30 గంటల వరకు విశ్రాంతి తీసుకొని 03:40 గంటలకు భారత ఉప రాష్ట్ర పతి రాధాకృష్ణకు స్వాగతం పలికి ప్రశాంతి నిలయంలో జరగనున్న భగవాన్ సత్యసాయి బాబా యూనివర్శిటీ 44వ స్నాతకోత్సవంలో పాల్గొంటున్నట్లు తెలియజేశారు.

అనంతరం రాత్రికి ప్రశాంతి నిలయ ంలో విశ్రాంతి తీసుకొని ఆదివారం ఉదయం 09:00 గంటలకు శ్రీసత్యసాయి హిల్ వ్యూ స్టేడియంలో నిర్వహించే భగవాన్ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవ వేడుకలలో పాల్గొంటారని, ఉత్సవాల అనంతరం ఉదయం 11:20 గంటలకు శ్రీసత్య సాయి విమానాశ్రయం చేరుకొని 11:30 గంటలకు తిరుగు ప్రయాణం కానున్నట్లు తెలియజేశారు. అంతకు మునుపు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల శాఖ మంత్రి నారాలోకేష్ శనివారం ఉదయం 08:15 గంటలకు ప్రత్యేక విమానంలో శ్రీసత్యసాయి విమానాశ్రయం చేరుకోనున్నారు. ఆయన రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ముఖ్యమంత్రులతో కలసి పై కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. నారా లోకేష్ 22వ తేది సాయంత్రం 06:20 గంటలకు కప్పల బండ వద్ద ఉన్న ఎపిఐఐసి లేఔట్ నందు బస చేయను న్నట్లు తెలియ జేశారు. అనంరతం 23వ తేదిన ఉదయం 9:00 గంటలకు హిల్‌వ్యూ స్టేడియంలో జరిగే భగవాన్ సత్యసాయి బాబా జయంతి వేడుకల్లో పాల్గొంటారన్నారు. అనంతరం 11:40 గంటలకు పాలసముద్రం వద్ద గల నాసిన్ కేంద్రాన్ని సందర్శించి అక్కడ జరిగే కార్యక్రమంలో 12:30 గంటల వరకు పాల్గొంటారని, అటు పిమ్మట అక్కడి నుండి బయలుదేరి 1:10 గంటలకు శ్రీసత్యసాయి విమానాశ్రయం చేరుకొని 1:50 గంటలకు ప్రత్యేక విమానంలో తిరుగు ప్రయాణం కానున్నట్లు అధికారులు తెలియజేశారు.

## సర్వ మతాలకు నిలయం సత్యసాయి ఆలయం

### నేటితో ముగిసిన సత్యసాయి 11వ ప్రపంచ సదస్సు ..

### ముఖ్య అతిథిగా మహారాష్ట్ర సీఎం ,ఒడిస్సా గవర్నర్.



సత్యసాయి మహా సమాధిని దర్శిస్తున్న మహారాష్ట్ర సీఎం, ఒడిస్సా గవర్నర్.



సంగీత గీతాలాపన చేస్తున్న గ్లోబల్ కౌన్సిల్ యువత



లబ్ధిదారులకు ఉచిత ఆటోలను అందిస్తున్న గవర్నర్, సీఎం, రత్నాకర్

పుట్టపర్తి రూరల్, నవంబర్ 21 ప్రభాతవార్త

సర్వమత నిలయమైన పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో సత్యసాయి సేవా సంస్థల 11వ ప్రపంచ సదస్సు రెండో రోజు కొనసాగింది. ఈ కార్యక్రమాన్ని వేద పఠనంతో ప్రారంభించారు. ఈ వేడుకలకు ఒడి స్సా గవర్నర్ కంభంపాటి హరిబాబు మరియు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్. ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వీరుతో పాటు మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అశోక్ చౌవన్ , మాజీ కేంద్రమంత్రి కరాట్ అవిడిస్టర్, పాల్గొ న్నారు. ఈ సందర్భంగా గ్లోబల్ కౌన్సిల్ పరిధిలోని యువత చేత అద్భు తమైన సంగీత విభావరి కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సత్యసాయికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపే విధంగా హ్యాపీ బర్త్డే డియర్ సాయి మా అను గీతం ప్రత్యేకంగా ఆకట్టుకుంది. అనంతరం సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు డాక్టర్ వి మోహన్ మాట్లాడుతూ ప్రశాంతి నిలయం ద్వారా సత్యసాయి ప్రపంచానికి నిస్వార్థమైన సేవను ప్రేమను పంచారని పేర్కొన్నారు. తదుపరి మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అశోక్ చావన్ సత్యసాయి ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ సత్యసాయి అందిస్తున్న నిస్వార్థమైన సేవలను కొనియాడారు. వీరితోపాటు ఒడిస్సా గవర్నర్ మాట్లాడుతూ నిరుపేదలకు అద్భుతమైన వైద్య సేవలను, త్రాగునీరును అందించడం సత్యసాయికే సాధ్యమని తెలిపారు. సత్యసాయిని ఆదర్శంగా తీసుకొని ప్రధానమంత్రి పథకాలను రూపొందిస్తు న్నారని పేర్కొన్నారు. తరువాత సత్యసాయి కాంస్య విగ్రహాన్ని దర్శించి నమస్కరించారు ఈ సందర్భంగా మేనేజింగ్ ట్రస్ట్ ఆర్జే రత్నాకర్ వారిని సత్య సాయి చిత్రపటంతో సత్కరించారు. అనంతరం సత్యసాయి సేవా సంస్థల ద్వారా ఉపాధి కల్పన కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులైన ఆటో డ్రైవర్లకు ఉచిత ఆటోలను మహారాష్ట్ర సీఎం ఒడిస్సా గవర్నర్ లబ్ధిదారులకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, బిజెపి నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు .. అలరించిన సంగీత విభావరి పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో శుక్రవారం సాయంత్రం వేడుకలు పట్టణంతో ప్రారంభమై సత్యసాయి సాహస సంస్థల 12వ ప్రపంచ సదస్సుకు సంబంధించి వీడియో పరికరాల ద్వారా ప్రదర్శించారు. అనంతరం గ్లోబల్ కౌన్సిల్ కన్వీనర్ అయినటువంటి డాక్టర్ సురేంద్ర కుమార్ కౌన్సిల్ పరిధిలోని 135 దేశాలలో సత్యసాయి సేవాదళ్ సభ్యులు విద్యా విభాగము, సేవా విభాగము, ఆధ్యాత్మిక విభాగ ము, యువ విభాగాలలో నిర్వహిస్తున్న టువంటి సేవా కార్యక్రమాలు గురించి వివరించారు. అనంతరం శ్రీ సత్యసాయి సేవా సంస్థల జాతీయ సేవాదళ్ కోఆర్డినేటర్ అయిన కోటేశ్వరరావు మాట్లాడుతూ జాతీయస్థాయిలో సేవా సంస్థలు విస్తరిస్తున్న తీరును వివరించారు. అనంతరం సత్యసాయి సేవా సంస్థల జాతీయ అధ్యక్షుడు నిమిషం పాండే 11వ ప్రపంచ సదస్సు ముగింపు సందేశాన్ని ప్రసంగించారు. అనంతరం పూణే నుండి వచ్చిన ప్రఖ్యాత సంగీత గాయకులైన రాహుల్ దేశ్ పాండే ఆధ్యాత్మికమైన సంగీత కార్యక్రమాన్ని ప్రదర్శించారు. మీరు ఆలపించిన యమునా తినారే మేరీ అను గీతం తలను ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం ట్రస్ట్ వర్గాలు సత్యసాయి చిత్రపటంతో గాయకుల బృందాన్ని సత్కరించారు. కార్యక్రమంలో వేలాది మంది దేశ విదేశీ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారం ఇక వేగవంతం

### రెవెన్యూ శాఖవే సమస్యలు అధికంగా ఉన్నాయి - ప్రజా దర్బార్ కు 150 ఫిర్యాదులు వచ్చాయి - సంబంధిత అధికారులు సమస్యలను సత్వరం పరిష్కారించాలి - గుమ్మఘట్ట ప్రజా దర్బార్‌లో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసుల



ప్రజా దర్బార్‌లో అర్జీలను స్వీకరిస్తున్న ప్రభుత్వ విప్ కాలవ



ప్రజా దర్బార్‌కు తమ సమస్యలతో హాజరైన అర్జీదారులు

గుమ్మఘట్ట నవంబర్ 21 ప్రభాతవార్త


ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రజలకు ప్రజా దర్బార్ వేదికగా సమస్యలు పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నారు అని విప్ కాల్వ పేర్కొన్నారు ప్రజా ఫిర్యాదుల స్వీకరణలో ఎమ్మెల్యేలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భాగస్వాములను చేశారని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసు లు స్పష్టం చేశారు. గుమ్మఘట్ట మండల కేంద్రంలో శుక్రవారం ప్రజా ఫిర్యాదుల స్వీకరణ (ప్రజా దర్బార్) కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలవ మాట్లాడు తూ...స్థానికంగా ఎక్కడి సమస్యలు అక్కడనే పరిష్కరి ంచేలా ప్రభుత్వం ప్రజా దర్బార్ నిర్వహిస్తూ వస్తోందన్నారు. గుమ్మగట్టలో నిర్వహించిన ప్రజా దర్బార్ ఫిర్యాదుల దినోత్సవ సందర్భంగా 150 ఫిర్యా దులు అందాయన్నారు. అందులో ఎక్కువ అర్జీలు రెవెన్యూ సంబం ధించిన అంశాలేనని స్పష్టం చేశారు. భూ భాగ పరిష్కా రాలు, పట్టాదారు పాస్ పుస్తకాలు, ఆన్లైన్ సమస్యలు, రాస్తా సమస్యలను అధిక శాతం మంది రైతులు తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. వీటితోపాటు వివిధ శాఖలకు చెందిన మరిన్ని ఫిర్యా దులు అందాయన్నారు.

వీటన్నింటిని సంబం ధిత ఉన్నతా ధికారుల దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా పరిష్కరించేలా చూస్తామన్నారు. ఆర్థికేతర సమస్యలను సత్వరం పరిష్కరిం చాలని సంబంధిత అధికారులను ఆదేశిం చారు. జూన్ లో ప్రారంభం కానున్న వ్యవసాయ పనులను దృష్టిలో ఉంచు కొని రైతులకు సంబంధించిన భూ సమస్యలను త్వరగా పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. తాజాగా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఎమ్మెల్యేలను ప్రజా ఫిర్యాదుల దినోత్సవం నిర్వహించడంలో భాగస్వాము లను చేశారన్నారు. ప్రతి మండల కేంద్రాల్లో ఎమ్మెల్యేల ఆధ్వర్య ంలో నెలకో సారి ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం చేపట్టనున్నట్లు వివరించారు. దాని వల్ల సమస్యలు వేగంగా పరిష్కారం అవుతాయని ముఖ్య మంత్రి సంకల్పిం చారన్నారు.

ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను మండల, జిల్లా అధికారు లతో పాటు ఆయా శాఖల ఉన్నతాధి.కారులకు నేరుగా చేరడం జరుగుతుందన్నారు. ఉన్నతాధికారులు కూడా వాటిని సమీ క్షించి త్వరితగతిన ప్రజా ఫిర్యాదులను పరిష్కరించడానికి వీలవు తుందని ఆయన తెలియ జేశారు. మండల పరిధిలోని ఆయా గ్రామాలకు స్మశాన వాటికలను నిర్మించాలని దళిత వాడలలోని సిసి రోడ్లు నిర్మాణాలు మురికి కాలువలు మండల కేంద్రంలోని అంబే ద్కర్ భవనం కొరకు, తదితర సమస్యలపై బీటిపి చిన్న కృష్ణ, ఎమ్మార్పీఎస్ హరిగోపాల్, ప్రజా దర్బార్‌కు అర్జీలు ద్వారా తెలియ జేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయరాములు, తహసిల్దార్ రజాక్ వలి, వై.పి రసూల్, అగ్రికల్చర్ ఆఫీసర్ నిర్మల్ కుమార్, వైద్యాధికారి సందేశ్ షాలోమ్, సూపర్వై జర్ ఆధిభయమ్మ, ఐసిడిఎస్ సిడిపిఓ పద్మావతి, సూపర్వైజర్ జ్యోతిలక్ష్మి, వెలుగు ఏపిఎం నారా యణ స్వామి, సర్పంచ్ విజయలక్ష్మి, మండల కన్వీనర్ కాలవ సన్నన్న, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బి టి పి చిన్న కృష్ణ, నాగరాజు, కుమార్‌రెడ్డి, సత్తిరెడ్డి, చెన్నప్ప, సత్యనారాయణ, సదాశివ, బంజోబయ్యా, ముత్తయ్య, రాముడు అర్జీదారులు ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ప్రత్యేక నవజాత శిశు సంరక్షణ యూనిట్ ప్రారంభం

### - ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన ఎమ్మెల్యే



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



శిశు సంరక్షణ యూనిట్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

గుంతకల్లు, నవంబర్ 21 ప్రభాతవార్త

ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రత్యేక నవజాత శిశు సంరక్షణ యూని ట్‌ను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రిలోని సమావేశ భవనంలో సూపరింటెండెంట్ డాక్టర్ జయవర్ధన్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. నియోజకవర్గ సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ ఎప్పటికప్పుడు స్పందిస్తుండటం హర్షినీయమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 8 యూనిట్లు మాత్రమే మంజూరైతే, అందులో గుంతకల్లు ఉందన్నారు. బడుగు, బలహీన పేద వర్గాల ప్రజలు యూనిట్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అప్పుడే పుట్టిన పిల్లలకు ఏవైనా సమస్యలు వస్తే గతంలో బళ్లారి, అనంతపురంకు వెళ్లాల్సి వచ్చేదన్నారు. ప్రధానంగా వైద్యులు పిల్లలను తమ కుటుంబ సభ్యుల్లా భావించి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. అంతకుముందు ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక యూనిట్‌ను ఎమ్మెల్యే పరిశీలించారు. ఇదిలా ఉండగా ఆసుపత్రిలో జనన, మరణ ధృవపత్రాల ఆలస్యంపై కౌన్సిలర్ అంజి ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఒక ఉద్యోగి మాత్రమే ఉండడం, తరచూ సర్వర్ల సమస్య తలెత్తుతుండడంతో కొంత ఆలస్యం అవుతోందని వైద్యులు తెలిపారు. దీంతో సచివాలయం నుండి ఓ ఉద్యోగి తాత్కాలికంగా ఆసుపత్రి లో పని చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, ఆర్డీఓ శ్రీనివాస్, తహశీల్దార్ రమాదేవి, మండల కన్వీనర్ రామన్నచౌదరి, నాయకులు తలారి మస్తానప్ప, హనుమంతు, ఫజులు. గుజరీ మహమ్మద్‌ఖాజా, ఫ్రూట్ మస్తాన్, రాయల్ వెంకటేష్, బీజేపీ నాయకులు కొలిమి రామాంజనేయులు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ పవన్‌కుమార్, యుగంధర్‌చౌదరి, రామ్మూర్తి, ఇందిరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ నేత హరీష్ రావును పరామర్శించిన మాజీ మంత్రి రఘువీరారెడ్డి



టిఆర్ఎస్ నేత హరీష్ రావును పరామర్శించిన మాజీ మంత్రి రఘువీరారెడ్డి

అనంతపురం, నవంబర్ 21, (ప్రభాతవార్త బ్యూరో)

సిడబ్ల్యుసి సభ్యులు, సీరియల్ కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి ఎన్ .రఘువీరారెడ్డి శుక్రవారం హైదరాబాదులో టిఆర్ఎస్ నేత, మాజీమంత్రి హరీష్ రావును పరామర్శిం చారు. హరీష్ రావు తండ్రి ఇటీవల స్వర్గస్తులు కావడంతో మాజీ మంత్రి రఘువీరారెడ్డి హరీష్ రావు ఇంటికెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పారు..

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభిస్తున్న దృశ్యం

గుత్తి, నవంబర్ 21 ప్రభాతవార్త

రైతుల సంక్షేమమే ధ్యేయంగా, వారు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే గు మ్మనూరు జయరాం పేర్కొన్నారు. స్థానిక మార్కెట్ యార్డ్‌లో శుక్రవారం కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. తేమ శాతంను బట్టి రైతులకు గిట్టుబాటు ధర అందుతుందన్నారు. పత్తి కొనుగోలు అయిన వెంటనే రైతులకు దశలవారీగా వారికి రావాల్సిన మొత్తాన్ని అందించడం జరుగుతుందన్నారు. గరిష్టంగా క్వింటాలుకు 8,100 రూపాయలు, కనిష్టంగా తేమ శాతం బట్టి 8,010 రూపాయల వరకు ధర చెల్లించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ ఎడి రాఘవేంద్ర కుమార్, జిడిఎ ఉమామహే శ్వరమ్మ, ఆర్డీఓ శ్రీనివాసులు, ఏడిఏ వెంకటరాముడు, తహశీ ల్దార్ పుణ్య వతి, గుత్తి, పామిడి, పెద్దవడుగూరు మండలాల వ్యవసాయాధికారులు ము స్తఫా అహ్మద్, విజయ్‌కుమార్, ముని కృష్ణ, మార్కెట్ యార్డ్ సెక్రెటరీ రామాం జనేయులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రతాప్, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి సరఫరా, విక్రయాలకు పాల్పడిన ఐదుగురి ముఠాకు10 సంవత్సరాల జైలు శిక్ష మరియు చెరో రూ 1 లక్ష జరిమా సంచలన తీర్పు వెలువరించిన అనంతపురం మొదటి జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి

### స్పెషల్ పి.పి, దర్యాప్తు అధికారులు మరియు నిందితులకు శిక్షలు పడేలా కృషిచేసిన అధికారులు, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ పి , జగదీష్

అనంతపురం కలెక్టరేట్ నవంబర్ 21 ప్రభాతవార్త గంజాయి సరఫరా చేస్తున్న ఐదుగురు ముఠా సభ్యులకు పది సంవత్సరాలు జైలు శిక్ష తో పాటు లక్ష రూపాయలు జరిమానా విధించిన జిల్లా తీర్పునిచ్చారు. గంజాయి సరఫరా చేస్తూ కట్టుబడిన ఏ వన్ ముద్దాయి అనంతపురం నగరంలోని రుద్రంపేట నివాసి జై గంగాధర్ (36)అలాగే ఎటు ముద్దాయి జై. స్వాతి (34) ఏ 3 ,మేకల ప్రసాద్ వయసు (40) ఏ 4. షేక్ గౌసియా, వయసు (44 ) ఏ 5. షేక్ హాజీవలీ( 28) ఏ 6. అడవాల చంద్రశేఖర్ ( 30 )అనంతపురం జిల్లాకు చెందిన ఈ ఆరుగురు నిందితులు గంజాయి విక్రయిస్తున్నట్లు రాబడిన సమాచారం మేరకు అనంతపురం స్పెషల్ డ్యూటీ ఆఫీసర్ ఎస్ ఈ బి సీఐ మారుతీరావు, అప్పటి స్థానిక నాలుగో స్టేషన్ టౌన్ సీఐ శ్రీనివాసులు మరియు సిబ్బంది కలిసి దాడులు నిర్వహించారు. జె.గొండ గంగాధర్ , జె .స్వాతి ఇంటిలో తనిఖీ చేయగా 30 కేజీల గంజాయి జూలై 18 2020 సంవత్సరంలో సీజ్ చేశారు. అలాగే మేకల ప్రసాద్ దగ్గర 10 కేజీలు, షేక్ గౌసియా దగ్గర 10 కేజీలు . షేక్ హాజీవలి దగ్గర 2 1/2 కేజీలు గంజాయి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. త్వరితగతిన దర్యాప్తు చేపట్టి అనంతరం అనంతపురం అడిషనల్ డిస్టిక్ జడ్జి నందు సి.ఐ. ప్రతాప్ రెడ్డి ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. ఈ కేసు లో అనంతపురం జిల్లా మొదటి అదనపు సెషన్స్ జడ్జి సి. సత్యవాణి ఈ కేసులో 05 మంది సాక్షులను విచారిం చిన తర్వాత నేరం రుజువైనందున శుక్రవారం ఐదుగురికి 10 సంవత్సరాల జైలు శిక్ష మరియు చెరో రూ 1 లక్ష జరిమాన విధిస్తూ తీర్పు వెలువరించారు. ఆరవ నిందితుడు చనిపోయాడు. ఈ కేసును లక్ష్మీనారాయణ ప్రాసిక్యూషన్ తరపున వాదించారు. అనంతపురం జిల్లా పి.జగదీష్ ఆదేశాల మేరకు అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు, సి ఎం ఎస్ సి.ఐ ఎస్ .విజయ భాస్కర్ గౌడ్ మరియు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ. జగదీశ్ పర్యవేక్షణలో కోర్టు లైజర్ ఆఫీసర్ శ్రీనివాసులు, కానిస్టేబుళ్లు రామమోహన్, కుళ్లాయప్పలు సాక్షులను సకాలంలో కోర్టులో హాజరు పరచి, నిందితులకు శిక్ష పడేందుకు తమ వంతు కృషి చేశారు. వీరందర్నీ జిల్లా ఎస్పీ అభినందించారు.

## బాబాసందేశాన్ని నాతో తీసుకెళ్తున్నా

( మొదటి పేజీ తరువాయి )



భగవాన్ సత్యసాయి మహాసమాధికి పుష్పాంజలి ఘటిస్తున్న మహారాష్ట్ర సిఎం దేవేంద్ర ఫడ్నవిస్



మహాసమాధి వద్దపుష్పాంజలి ఘటిస్తున్న ఒడిశ గవర్నర్ డా.కంభంపాటి హరిబాబు

కావాలని, అదే ప్రతి ఒక్కరూ స్వామి వారికి ఇవ్వగలిగిన పుట్టినరోజు గిఫ్ట్ గా అభివర్ణించారు. శ్రీసత్య సాయి సేవా సంస్థల అఖిల భారత అధ్యక్షులు నిమిష్ పాండ్యా మాట్లాడుతూ, ప్రశాంతినిలయం కు రావడం వల్ల, శ్రీ సత్య సాయి సేవా సంస్థలు ద్వారా సేవలో పాలొనడం వల్ల ప్రతిఒక్కరూ మార్పు చెంది తమ జీవితాల్ని ఉన్నతంగా తీర్చి దిద్దుకో వడానికి దోహద పడుతుందని తెలియ చేశారు. మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, రాజ్య సభసభ్యుడు అశోక్ చవాన్ మాట్లాడుతూ, తానూ ఎన్నో ఏళ్ళుగా తన పదవికి సంబ ంధం లేకుండా, కేవలం భక్తు డిగా మాత్రమే పుట్టపర్తిని సందర్శిస్తూ వచ్చానని తెలిపారు. ఒకసారి అకస్మాత్తుగా వచ్చిన సందర్శన తనలో మరింత వినమ్రతను, భక్తిని పెంచిందని భావోద్వేగంతో గుర్తుచేసుకున్నారు. తాను 55 సంవత్సరాలుగా పుట్టపర్తి వస్తున్నానని, భగవాన్ బాబా వారి ఆశీస్సులు తనకు ఎంతగానో దోహదపడ్డాయని, కాపాడాయని అయన పేర్కొన్నారు. ఇప్పటికీ బాబా వారు రక్షిస్తూనే ఉన్నారని అశోక్ చవాన్ పేర్కొన్నారు. కేరళ శ్రీ సత్య సాయి సేవా సంస్థలు చేపట్టిన "శ్రీ సత్య సాయి జీవన ఉపాధి" కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ, కేరళ రాష్ట్రానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు 100 ఆటోల పంపిణీ కార్యక్రమంను విశిష్ట అతిథుల హస్తాలతో ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో భాగంగా ఆర్థికంగా వెనుకబడిన ఐదు గురికి ఆటోరిక్షాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ట్రస్టీలు కూడా పాల్గొన్నారు